



"మనం యీ రోజు ఇల్లాట ఆడుకుందాము. మరి నాకేమో యిద్దరు పాపలు, నీకు వీళ్లిద్దరూ పాపలు. నీకేమైనా కావలసివస్తే నీ పాపలను మా యింటికి పంపాలి, నాకేమైనా అవసరమైతే నా పాపల్ని నీ యింటికి పంపుతాను.

అంతేగాని నీవు మాత్రం మా యింటికి ఎంతో అవసరమైతేనే రావాలి సుమా! ఏం? నేనూ అంతే"

ఆఖరి మాటలతో నాకు ఫక్కున నవ్వొచ్చింది. ఆ పిల్లల అమాయకపు తెలివితేటలకు, వారి మాటలకు నాకేగాదు ఎవరికైనా నవ్వొస్తుం దనిపిస్తుంది. నేను మా వారిని ఆఫీసుకు పంపి, భోజనం చేసి పడక గదిలో మంచంమీద పడుకుని కిటికీలో నుండి చూస్తున్నాను. ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల వయసుగల పిల్లలు కిటికీ దగ్గరున్న చెట్టు క్రింద చేరి ఆడుకుంటు న్నారు నాకు రోజూ యీ టైమ్‌లో మంచంమీద చేరి వాళ్ల ఆట చూడటం వాడుకా, వేడుకా అయింది. ఇలా చూస్తుంటే 'నిజంగా పిల్లల తత్వాలలోగాని, చేష్టల్లోగాని ఎంత సహజత్వం వుంది!' అనిపిస్తుంది. అన్నిటికీమించి వాళ్లలోవున్న అమాయకత్వం నన్నెంతో ఆకర్షించింది. అందుకే క్రమం తప్పకుండా ప్రతిదినం వీళ్ళ ఆట చూడటం అలవాటైంది నాకు.

ఈ రోజు ఆట చాల యింట్రెస్టింగ్‌గా సాగుతున్నట్లనిపించింది. ఒకమ్మాయి యిద్ద

**రూ. 600 లు**

**బహుమతి పొందిన కథ**

రమ్మాయిలను, ఇంకో అమ్మాయి మరింకో యిద్దరమ్మాయిలను తీసుకుని వేరు వేరుజాగాలలో చిన్నగా యిసుకతో యిండ్లలాగా తయారు చేసుకుని ఆట ప్రారంభించారు

"అబ్బబ్బ! ఏం పిల్లలు బాబూ? వంట య్యేదాకా గూడ ఓపిక పట్టరు. కాసే పాగండర్రా" అంటోందొకమ్మాయి వంట చేస్తున్నట్లు నటిస్తూ.

"మేమేం చేశాము?" అని పిల్లలు అడుగుతుంటే, "అదికాదర్రా, మీరు అల్లరి చేస్తున్నట్లు, నేను మిమ్మల్ని కేకలేస్తున్న ట్లన్నమాట. మనింట్లో అమ్మా వాళ్ళు మనల్నిలాగే కేకలేస్తారుగదా,.. ఊఁ, రండి రండి అన్నమైంది పెడతాను" అంటూ నాలుగాకులు పోగేసుకుని వాటిల్లో అన్నం లాగా వడ్డించి, అచ్చు తల్లి పిల్లలకు అన్నం పెడుతున్నట్లుగానే వడ్డిస్తూ, 'క్రింద మెతుకులు పడకుండా తినండి' అంటూ మందలించసాగింది. ఆ తర్వాత 'ఎదురింటి పిల్లలతో ఆడుకో పొండ'ంటూ పంపేసింది.

కాసేపయ్యాక ఎదురింటి పిల్లలతో కలిసిరాగా, ఆ పిల్లలతో 'సాయంత్రం మీ అమ్మను నా యింటికి రమ్మన్నానని చెప్పండి' అని ఎదురింటమ్మాయిని పిలిపించు కుంది. ఆ అమ్మాయి రాగానే, "ఇపుడు నేను నిన్ను కాఫీ త్రాగమంటాను, నీవు 'వద్దులెండి' అనాలి" అంటూ రెండు గ్లాసుల్లాగా తయారు చేసుకున్న వాటిలో కొన్ని నీళ్ళుపోసి అందిస్తూ, 'కాఫీ త్రాగండి' అందా యింటమ్మాయి. అవతలమ్మాయి 'వద్దండి, వద్దండి త్రాగే వచ్చాను' అంటోంది.

వాళ్ల అమాయకపు చేష్టలకు నాకు నవ్వాగడంలేదు. 'ఇంత వయసొచ్చినా,

# ఐటెక్స్

కాటుక & తిలకము

నాణ్యతలో గొప్పవి

అందమైన రంగులు










33 సంవత్సరముల అనుభవము వేరు విధముగ వుండుటకు వీలులేదు.

ARAVIND LABORATORIES
MADRAS-600 033

AL:T2


# బొమ్మ

క్రొత్తగా పెళ్ళైన నాకు గూడ యింటికి వచ్చిన అతిథుల నెలా మర్యాద చేయాలో సరిగా తెలియదే, పిల్లకింత బాగా ఎలా తెలిసొచ్చిందా !' అనాశ్చర్య మేసింది. ఇంతలో పెద్దవాళ్ళు కేకలేయటంతో ఆరోజు ఆట బంద్ చేసి ఎవరిండ్లకు వారెళ్ళిపోయారు.

* * *

మళ్ళీ మరునాడు అదేసమయానికి వచ్చి చెట్టుక్రింద చేరారు పిల్లలు. "ఈరోజు మనం పెళ్ళాటఆడుకుందాం. మాయింట్లో ఆడబొమ్మ, మీ యింట్లో మగబొమ్మ, ఈ రెండు బొమ్మలకు పెళ్ళి చేద్దాం" అంటూ ప్రారంభించారు. ఎలా గుర్తు వచ్చిందో యేమో, ఒకమ్మాయి చేతిలో బరిణ లాంటిది తీసుకుని గబగబా కిటికీ దగ్గరకు వచ్చి, "ఆంటీ మా యింట్లో బొమ్మల పెళ్ళి జరుగుతోంది తప్పక రండం"టూ ఆహ్వానించి వెళ్ళిపోయింది. 'అలాగే' అని నేను కిటికీలో నుంచే చూడ సాగాను.

అచ్చు పెద్దవాళ్ళు పెళ్ళిచేసే విధంగానే చిన్న చిన్న ఆకులతో పందిరిలాగా వేసి అందులో పెళ్ళి చేయటం మొదలెట్టారు. ఆడపెళ్ళివారు మగబొమ్మ కాళ్ళను పళ్ళెం లాంటి దానిలో పెట్టి కాళ్ళు కడిగి ఆ నీళ్ళను వారి తలలపైన చల్లుకున్నారు. నేను నవ్వుకుంటూ వారు చేసే ప్రతి పనీ శ్రద్ధగా చూస్తున్నాను. తర్వాత తాళికట్టు అంటూ మగపెళ్ళివారు ఆడబొమ్మకు తాళి కట్టారు. ఆ తర్వాత రెండు డబ్బా మూత లలో యిసుకపోసి, రెండు బొమ్మల చేత తలంబ్రాలలాగా పోయించారు.

పెళ్ళైయిందనిపించి, కానుక లివ్వాల నంటూ సిగరెట్ పాకెట్ ముక్కలు, చిన్న చిన్న ప్లాస్టిక్ సామాన్లు చదివించారు. ఆ వేడుక నాకు మరింత సరదాగా అనిపించి, నిజంగా రెండు రూపాయ నోట్లను విడి విడిగా, ఒకమ్మాయినిపిలిపించిరెండు బొమ్మ లకు యివ్వమన్నాను.

"అరె! నిజంగా డబ్బా, వద్దు ఆంటీ మేము వూరికే ఆడుకుంటున్నాము" అని ఆ అమ్మాయి తీసుకో. నిరాకరించగా, 'ఫరవా లేదు, వుంచుకుని బొమ్మల పేరుతో ఏమైనా కొనుక్కోండి' అని చేతిలో వొక్కి పెట్టి పంపేసు. తర్వాత విందు భోజనాలు గూడ అయినాయనిపించి, ఆ రోజుతో ఆట ముగించి వెళ్ళిపోయారు.

ఇలా రోజూ కొక ఆట ఆడుతుంటారా పిల్లలు.

* * *

ఈ రోజెందుకో పిల్లలు ఆటకురాలేదు. వాళ్ళకోరకు ఎదురు చూసి చూసి, చివరకు ఓపిక నశ్చిలేక బయటకు వచ్చి ఒకమ్మా యిని పిలిపించి కారణమడగ్గా, వాళ్ళు యీ దినం 'ఎగ్జిబిషన్' చూడటానికి వెళు తున్నారట. అందుచేత చదూరవ్వాలని ఆటకు రాలేదన్నారు. అప్పుడు నాకు జ్ఞప్తికి వచ్చింది. ఈ పూర్లో ఎగ్జిబిషన్ వచ్చి వారం రోజులైంది. 'చాల బాగుందని, అందులో ఎన్నెన్నో క్రొత్తవి, వింతైనవి బొమ్మలూ, ఆటవస్తువులు చాల వున్నాయని చూసిన వారంతా అంటున్నారు. 'ఏనా రాత్రి ఎగ్జిబిషన్‌కు వెళ్ళడానికి యిప్పటి నుండే ఆట మానేసి యింట్లో వుండిపోవటమెందుకో?' అనుకుంటూ నేను గూడ సాయంకాలానికి త్వరత్వరగా వంట చేసే

# దీపాల మాల

– సుచంద్ర

దీపాల మాల వెలిగె
మురిపాల వేలలా
అనురాగ హేలలా
అసమాన, అన్యాయ
అక్రమార్జనల తమసు నిర్మూలింప;
మనసు చిగురొత్తింత.
నరక రూపము నింపెత్తిన
ప్రతినరుని పొగరు కతలను పరిమార్చ
దీపాల మాల వెలిగె; జయకరక రాసి వెలిగె.
అవినీతి అంధజగతి తొలగె
మరచిపోయిన మానవత మొలకలెత్తించ
సమత మమతల నవలోకపు దారి కాన
జ్ఞానదీపాల వెలుగున ప్రతియొకరు
జాగృతినీయ
దీపాల మాల వెలిగె
మురిపాల వేల సాగె.
మనిషిని మనిషిగ మార్చి
ఋషికల్పగ జేయునట్టి
దివ్యదీపాల మాలికలకు వందనము;
అభివందనము

మా వారు రాగానే వారితో మాట్లాడి, ఒప్పించి మేముగూడ ఎగ్జిబిషన్ చూడ టానికి వెళ్ళాము.

నిజంగానే ఎగ్జిబిషన్‌లో చాల వింతైన వస్తువులున్నాయి. కూరగాయలు తరిగే సామాన్లు, బొమ్మలు, గాజులు, ప్లాస్టిక్ సామాను, పర్సులు, లెదర్ బాగ్‌లు, వైర్ బాగ్‌లు, బట్టలు, చీరలు యింకా అనేకం విడివిడిగా టెంట్స్‌లలో లైట్ల కాంతికి జిగేలుమంటూ మెరిసిపోతున్నవి. చూస్తుంటే అన్నీ కొనేద్దామా అనపిస్తున్నది. అప్పటికే మేము చాల వస్తువులు కొన్నాము నేను గాజులు, కూరగాయలు తరిగే వో సాధనమూ, ప్రింటెడ్ పెయింట్ చీరొకటి, వో వానిటీ బాగ్ తీసుకున్నాను. మావారు గూడ వో సిగరెట్ లైటరు, క్రొత్తరకం బెల్టు, నాలుగు బనియన్లు, హాండ్ కర్చీఫ్‌లు అవీయివీ కొ. . రు. ఇవన్నీ మోసుకోవటానికి వో పెద్ద వైర్‌బాగ్ కొని అందులో నింపుకున్నాము. ఇలా కావలసిన వన్నీ తీసుకుని తిరుగుతుండగా, ఒకచోట మమ్మల్ని అమితంగా ఆకర్షించిందో వింతైన బొమ్మ.

ఆ బొమ్మ చాల తమాషాగా వుంది. మరీ అంత పెద్దగాను, చిన్నగాను లేకుండా సమసైజులో వుంది. ఆ బొమ్మకు వేసిన డ్రస్ ఎవరెలా అనుకుంటే అలాకనిపిస్తోంది. ఒకసారి గౌనులోను, మరోసారి స్కర్ట్‌లోను, ఇంకోసారి చీరలోను కనిపిస్తున్నది దానికి వెనుక వైపు కీ' ఆన్ చేయగా అది (ఆ బొమ్మ) అన్నిపనులూ చేస్తుంది. పళ్ళుతోమటం మొదలుకొని, వంట చేయటం, తినటం, త్రాగడం, కడగటం, డాన్స్ చేయటం మొదలైన పనులన్నీ ఆ బొమ్మ చేస్తుంది. దానిని వో గాజు కేస్‌లో వుంచారు. ఎన్నో బొమ్మలు యిలా 'కీ' యిస్తే ఒకేపని చేయటం మాత్రం చూశానుకాని, యిలాఅన్నిపనులూ ఒకేబొమ్మ చేయగా చూడటం యిదే ప్రథమం. ఆ బొమ్మ చాల మందిని ఆకర్షిస్తోంది. ఎగ్జిబిషన్‌లో సగభాగం చాలసేపు ఆ బొమ్మ దగ్గరే గడిపేస్తున్నారు.


నాకెలాగైనా ఆ బొమ్మను కొని యింటికి తీసుకెళ్ళాలనిపించింది. వెంటనే ధాని ధరడిగించాను. పాతిక రూపాయ లన్నారు. మా వారికి చెప్పి పర్సు తీస్తుం డగా పదిహేను రూపాయలకన్న ఎక్కువ లేదు. ముందే చాల వస్తువులు కొన్నందు లకు డబ్బంతా అయిపోయింది. ఇప్పుడా బొమ్మ కొనాలంటే పది రూపాయలు ఎక్కువ కావాలి. ఎలాగ? అనాలోచిస్తు న్నాను. నా దగ్గఉన్న వస్తువులు చూసే సరికి కోపంగా వుంది. 'అవన్నీ కొనకముందే యీ బొమ్మ నెందుకు చూడలేదా?' అని






నన్ను నేను కాసేపు తిట్టుకున్నాను. ఎందుకో యీ వస్తువులన్నీ గూడ ఆ బొమ్మకు సాటిరావనిపించింది. అలా ఆ బొమ్మ కొరకు నాలో నేను మథనపడు మండగా, మా వారు నా బాధ చూడలేక 'రేపు మళ్ళీ వచ్చి నేనీ బొమ్మను తీసుకు వస్తాను' అని సర్దిచెప్పి నన్నింటికి తీసుకెళ్ళారు.

ఇంటికి వెళ్ళిందర్వాత గూడ నాకా రాత్రి సరిగా నిద్ర పట్టలేదు. మనసంతా ఆ

బొమ్మపైనే నిమగ్నమైంది. ఏప్పుడు తెల్లారి, మళ్ళీ ఎప్పుడు రాత్రవుతుందా ? మావారు ఎప్పుడు ఎగ్జిబిషన్‌కు వెళ్ళి ఆ బొమ్మను తీసుకు వస్తారా? అని ఆతురతగా ఎదురు చూడసాగాను.

తెల్లారింది. గబగబా కాఫీ టిఫిన్లు ముగించి, వంటచేసి, మావారిని ఆఫీసుకు రెడీచేసి. 'సాయంత్రం మరచిపోకుండా త్వరగా రండం'టూ హెచ్చరించి పంపాను. ఆ తర్వాత నేను భోజనంచేసి, నాదినచర్యకు భంగం కలగకుండా పడకగదిలో మంచం మీద చేరి కిటికీలోకి తొంగి చూశాను. చిత్రం ! రోజా చెట్టు క్రింద చేరి ఆడుకుంటున్న పిల్లలు, నిన్నటిదినం నేను ఎగ్జిబిషన్‌లో చూసి వచ్చిన బొమ్మతో ఆడుకుంటున్నారు.సందేహంలేదు. అదినేనుచూసి వదిలేసి,యీరోజుయింటికి తెచ్చుకుందామను కుంటున్న బొమ్మే. ఆ బొమ్మతో పిల్లలు ఆడుకుంటుంటే చూడముచ్చటగా వుంది. నా ప్రియమైన బొమ్మను యిలా యింత త్వరగా, యింత దగ్గరలో, అదీ నాకు బాగా అలవాటైన పిల్లల దగ్గర చూడటం ఆశ్చర్యమేసింది.ఏమైతేనేం యీ బొమ్మతో రోజా వీళ్ళెలా ఆడుకుంటారో చూడాలన్న సరదా ఎక్కువైంది.

ఆ బొమ్మను తీసుకున్న వాళ్ళంతా "మా పాప, మా పాప" అంటూ ముద్దు పెట్టుకోవటం, దానికి స్నానం చేయించటం, పౌడర్ వేసి బొట్టూ కాటుకా పెట్టటం, నిద్రబుచ్చటం–యిలా పెద్దవాళ్ళు పిల్లలకు చేసే పనులన్నీ క్రమం తప్పకుండా విధిగా చేసేవారు. ఇవన్నీ అంత శ్రద్ధగా ఆలకించి, అలాగే ఆచరిస్తున్న వారి తెలివిని మెచ్చుకోలేకుండా వుండలేకపోయాను. ఏమైతేనేం నాకు దక్కకపోయినా, యిలానాకు దగ్గరలో యీ పాపల చేతులలో ఆడుకో బడుతున్న బొమ్మను రోజా చూసుకుంటూ తృప్తి చెందసాగాను.

*   *   *

ఈరోజు ఆదివారం. మా వారు తన ఫ్రెండెవరో మమ్మల్నిరువుర్నీ రమ్మన్నాడని వుదయమే నన్ను తీసుకెళ్ళారు. వాళ్ళింట్లోనే భోజనంచేసి మళ్ళీ సాయంకాలం వస్తామని చెప్పారు. 'అయ్యో యీ దినం ఆటచూడనే' అన్న బాధెక్కడో మనసులో కలుక్కుమంది: ముఖ్యంగా ఆదివారం చాల మంది పిల్లలు చేరి, మరింత సందడిగా వుంటుంది.కాని తప్పనిసరికాబట్టి ఈ ఆదివారం మాత్రం ఆట చూడటానికి తిలోదకా లర్పించి మావారితో కలిసి వాళ్ళ ఫ్రెండింటికి వెళ్ళిపోయాను. ఎందుకో నేను వెళ్ళిన యింట్లో వారు ఎంతో మర్యాదగా మాట్లాడుచు, చాల ఆప్యాయంగా చూస్తున్నా, నాకు మాత్రం అక్కడ ఎక్కువసేపు వుండాలనిపించలేదు నా మనసంతా యింటి దగ్గర చెట్టు క్రింద చేరి ఆడుతున్న పిల్లలపైన, బొమ్మపైనే వుంది. 'ఎపుడెప్పుడింటికి వెళ్ళి బొమ్మను చూస్తానా' అననిపించ సాగింది.

సాయంత్రం నాల్గింటికి యిల్లుచేరాము. ఇంటికి వెళ్ళేసరికి, యింటి ముందు చాల మంది పిల్లలు చేరారు. కాని రోజూ జాలిగా, తమాషాగా నవ్వుతూ ఆడే పిల్లలు దిగులుగా ముఖాలు వ్రేలాడదీసుకుని ఏడుస్తున్నారు. విషయమేంటో కనుక్కుందామని దగ్గరగా వెళ్ళేసరికి, వాళ్ళముందు ఓ చిన్న చెక్క పలక మీద రోజా వాళ్ళాడుకుంటున్న బొమ్మను శవంలా పరుండ బెట్టారు. కాని దాని (ఆ బొమ్మవి) కాళ్ళు, చేతులు విడి విడిగా విరిగి పడున్నాయి. ఆ రూపంలో బొమ్మను చూసేసరికి నాకు చాల బాధేసింది. వెంటనే 'ఎందుకిలా చేశారు? ఎందుకేడుస్తున్నారు?' అనడిగాను.

! అప్పుడసలు విషయం బయట పెట్టారు వారు.

"అదికాదు అంటీ, మరే. యీ రోజు 'చావాట' ఆడుకుందా మనుకున్నాము."

"ఏమిటీ? చావాటా ! ఛఛ అదేంమాట. ఎవరు చెప్పారు మీకు యిలా ఆడుకోమని?" అంటూ కోపంగా చూశాను వాళ్ళవైపు.

వాళ్ళు ఏమాత్రం జంకు లేకుండా, "మొన్న మా వెనుకింట్లో చిన్న బాబు చనిపోయినపుడు యిలాగె పడుకోబెట్టి స్నానం చేయించి, యిలా గుడ్డ కట్టి చెక్క మీద పండబెట్టి ఏడ్చారు. అందుకే మేము గూడ అలాగె చేద్దామని, బొమ్మ చచ్చిపోయిందని, దానిని పనిచేయకుండా పండబెట్టి, దానికున్న బట్టలు విప్పేసి, మేమంతా కలిసి దానికి స్నానం చేయించి యీ గుడ్డతో (ఓ పాతగుడ్డను చూపించి) ఆరోజు బాబుకు చుట్టినట్టుగా చుట్టబోగా యీ బొమ్మవి కాళ్ళూ చేతులూ విరిగిపోయాయి అంటీ" అంటూ మళ్ళీ ఏడవసాగారు. వారి అమాయకత్వానికి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు. అంతకంటె ముఖ్యంగా వాళ్ళ ఆట ప్రకారం బొమ్మ చనిపోయినందుకు ఏడుస్తున్నారో లేక బొమ్మ విరిగిపోయినందు కేడుస్తున్నారో నాకు బోధపడలేదు. బొమ్మ విరిగిపోయినందులకు బాధ పడుతూ నేనూ వారితో శృతి కలిపాను.

